# రూషాగడ్డి (పామా రోజా)

దీని తైలాన్ని సబ్బులు, పొగాకు మరియు ఆహార పదార్థాల సువాసన పెంచుటకు, దోమలను వికర్షించే పదార్థాల తయారీలో వాడుచున్నారు. దీని పూల భాగాలు మరియు భూమిపై ఉండే మొక్క ఇతర భాగాల నుండి తైలాన్ని తీస్తారు. అతి తక్కువ పెట్టుబడితో పండించదగ్గ పంట. తక్కువ వర్షపాత ప్రాంతాలకు అత్యంత అనుకూలమైనది.

**నేలలు :** అన్ని రకాల నేలల్లో పండుతుంది. బంజరు, క్షార (ఉదజని సూచిక 9.5 వరకు) భూముల్లో వర్షాధారంగా కూడా సాగుచేయవచ్చు.

**వాతావరణం :** సాలీనా 150 సెం.మీ. వర్షపాతం అవసరం. లేనిచో నీటిపారుదల కింద సాగు చేయవచ్చు. వర్షాధారంగా కూడా సాగు చేయవచ్చు.

**రకాలు :** త్రిష్ణ, పి.ఆర్.సి.-1.

**నారు :** మే, జూన్ మాసాల్లో విత్తనాలను (1.5-2.0 కిలోలు) ఒక రాత్రి నీటిలోనానబెట్టి, పదిపాళ్ళ ఇసుకతో కలిపి, నారుమళ్ళలో 20 సెం.మీ. దూరం గల వరుసల్లో నాటాలి. షుమారు 30-40 రోజుల్లో మొక్కలు నాటటానికి సిద్ధమవుతాయి.

**నాటటం మరియు ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు, 120 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేయాలి. 45×30 సెం.మీ. దూరం పాటించి జూన్-జూలైలో నాటుకోవాలి. పై పాటుగా ఎకరాకు నాటిన 30 మరియు 90 రోజులకు 20 కిలోల చొప్పున యూరియా వేయాలి. ప్రతి కోతకు ఎకరాకు 30 కిలోల యూరియాను రెండు దఫాలుగా వేసుకోవాలి.

**యాజమాన్యం :** విత్తిన తరువాత 3-4 రోజులకు ఒకసారి, తదుపరి 10-12 రోజుల కొకసారి నీరు ఇవ్వాలి.

**అంతరకృషి :** మొలకెత్తిన నెల రోజుల వరకు కలుపు లేకుండా చూసుకోవాలి.

**కోతలు :** నాటిన 3-4 నెలలకు మొదటి కోతకు వస్తుంది. తైలం ఎక్కువగా పుష్పాలలో ఉంటుంది. అందుచేత పంట పూత మీద ఉన్నప్పుడు కోత తీయాలి. భూమి నుండి 15-20 సెం.మీ. ఎత్తులో గడ్డి కోయాలి. తర్వాత ప్రతి 2-2 1/2 నెలలకోసారి, 5-6 సంIIల వరకు కోతలు తీసుకోవచ్చు. ఎకరాకు సంవత్సరానికి 40-60 కిలోల తైలం, రూ. 12,000-15,000 వరకు నికరాదాయం లభిస్తుంది. ఒక టన్ను గడ్డి (పూతతో యున్నప్పుడు) సుమారు 4-4.5 కిలోల తైలమునిస్తుంది. వర్షాధారముగా పండించినప్పుడు ఒక సంIIలో 2 కోతల ద్వారా 30-35 కిలోల తైలం దిగుబడి లభిస్తుంది
.